

23న వికాసలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ

వికాస ఆధ్వర్యంలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సంస్థలో టెక్నిషియన్ ఉద్యోగానికి ఈ నెల 23 తేదీ శుక్రవారం వికాస కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహి స్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్. ఈ ఉద్యోగానికి ఐ.టి.ఐ (ఫిట్టర్) ఉత్తీర్ణులై అప్రెంటీస్ (ఎస్సివిటి) కలిగిన ఫ్రెషర్స్, అనుభవం ఉన్న పురుష అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి సంవత్సరానికి రూ.రెండు లక్షల నుండి రూ.3.5లక్షల వరకు జీతం ఉంటుందన్నారు. ఈ ఉద్యోగానికి ఎంపికైన వారు హైదరా బాద్‌లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 23వ తేదీ స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో గల వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్, ఆధార్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో లతో హాజరు కావలన్నారు. వివరాలకు 8790400777 నంబర్ లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు www.vikasajobs.com చూడలని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



శీతలీకరణ యంత్రాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - కాకినాడ

రెడ్ క్రాస్ రక్త నిధి ద్వారా తలసీమియా వ్యాధిగ్రస్తులకు, ఆపదలో ఉన్న వారికి కోవిడ్ సమయంలోను నాణ్యమైన రక్తాన్ని అందించడంలో రెడ్ క్రాస్ రక్తనిధి సేవలు ప్రశంసనీయమని రెడ్ క్రాస్ జిల్లా శాఖ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ కతికా శుక్లా అభినందించారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ నుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖల ద్వారా జిల్లా రెడ్ క్రాస్ రక్త నిధికి సమకూరిన రూ.16 లక్షల విలువయిన శీతలీకరణ యంత్రాలను కృతికా శుక్లా బుధవారం కాకినాడ రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే రెడ్ క్రాస్ శిశు సంరక్షణ, మహిళా సంక్షేమం, నైపుణ్య శిక్షణాభివద్ధి కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మెన్ డి.రామారావు మాట్లాడుతూ నూతనంగా సమకూర్చుకున్న శీతలీకరణ యంత్రాలతో సుమారుగా 600 యూనిట్ల రక్తాన్ని నిలువ చేయడానికి అదనపు వసతి సమకూరిందన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ .సుగుణ, కోశాధికారి జి.శివ రామకృష్ణ, ఇంజనీరింగ్ కార్యవర్గ సభ్యులు ఎన్‌విఆర్‌కె ప్రసాద్ బాబు, ఎస్‌విఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాల పంపిణీ వేగవంతం

వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాలో భూ హక్కు పత్రాల పంపిణీ పురోగతిని ఆయా మండలాల అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లుతో కలెక్టర్ కృతికా శుక్లా జెసి ఎస్.ఇలక్కియా, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్‌లతో కలిసి సమీక్షించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద జిల్లాలో,121 గ్రామాల్లో సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. వివాదాలకు తావు లేకుండా సర్వే నెంబర్లు, విస్తీర్ణం తదితర వివరాలు నిశితంగా పరిశీలించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయా మండల వారీగా పత్రాల పంపిణీ పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవో బీవీ రమణ, జె. సీతారామారావు, వివిధ మండలాల తహశీల్దార్లు, పురపాలక సంఘాల కమిషనర్లు పాల్గొన్నారు.

లెక్క తేలడం లే..!

- దేవదాయ శాఖ ఆలయాల్లో పేరుకుపోయిన ఆడిట్ బకాయిలు
- జిల్లాలో రూ.58 కోట్ల పైనే బకాయిలు
- ఒక్క అన్నవరంలోనే రూ.30 కోట్ల బకాయిలు
- అన్ని ఖర్చుల్లోను లెక్కలకు పొంతన లేదు
- ఆడిట్‌లో చూపించలేక తలలు పట్టుకుంటున్న ఇఓలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లాలో అనేక కీలక ఆలయాల్లో దేవుడి సొమ్ముకు లెక్కలు తేలడం లేదు. చేసిన ఖర్చులకు, చూపిస్తున్న అంకెలకు పొంతన ఉండడం లేదు. నిత్యం పూజల కోసం చేసిన ఖర్చుల నుంచి అన్నప్రసాదం, ఉత్సవాల ఏర్పాట్ల వరకు ఇఒలు నమోదు చేయించిన లెక్కల్లో అనేక అభ్యంతరాలు వెలుగులోకి వస్తు న్నాయి. దేవుడి సొమ్ము ఖర్చు పెట్టే విషయంలో పారదర్శకతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఒకటి రెండు కాదు ఏకంగా రూ. 58.25,1800 సంబంధించి ఆడిట్ శాఖ అభ్యంతరాలు గుర్తించింది. అన్నవరం ఆలయంలో ఏకంగా రూ.30 కోట్లకు సంబంధించి లెక్కల్లో వ్యత్యాసాలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. ద్రాక్షారామ, పిఠాపురం, సామర్లకోట, అంతర్వేది తోపాటు అనేక ఆలయాల్లోనూ ఇదే తంతు. మొత్తం ఈ ఆలయాల రికార్డు చూపించిన లెక్కల్లో 21,748 అభ్యంతరాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయాలకు జిల్లా పెట్టింది పేరు. మొత్తం ఇక్కడ 1951 దేవాల యాలుండగా, ఇందులో ఎ, బి, గ్రేడ్ ఆలయాలు 350 ఉన్నాయి. ఈ దేవాలయాల్లో నిత్యం స్వామివారికి పూజల సామగ్రి, నిత్య అన్నదానం కోసం సరుకులు, జీతాలు, వివిధ పండుగల ఉత్సవాల ఖర్చులు, పందిళ్లు, పూల కొనుగోలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం కోట్లలో డబ్బులు వెచ్చిస్తారు. అయితే ఇలా దేవుడి సొమ్ములు ఖర్చు చేసే విషయంలో అనేక ఆలయాల్లో కొందరు ఇఒలు తమకు అందినకాడికి దండేసుకుంటున్నారు. చేసిన ఖర్చు లకు, చూపించే లెక్కలకు పొంతన లేకుండా రికార్డులు నిర్వహిస్తున్నారు. ఇలా కోట్లలో డబ్బు అక్రమార్కుల జేబుల్లోకి పోతోంది. ముఖ్యంగా అన్నవరం, ద్రాక్షారామ, పిఠాపురం, సామర్లకోట తదితర కీలక ఆలయాల్లో పలు అవకత వకలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా కొందరు ఇఒలు చూపిస్తున్న ఖర్చుల లెక్కలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ తరహా అక్రమాలు పెరిగిపోవడంతో గత ఏడాది అక్టోబరులో రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఆడిట్ శాఖకు లేఖ రాసి ఖర్చులపై అభ్యంతరాలు గుర్తించాలని కోరారు. దీంతో జిల్లాలో పెద్ద ఆలయాల తోపాటు పలు చిన్న ఆలయాలను కూడా జిల్లా ఆడిట్ శాఖ జల్లెడ పట్టింది. అన్నవరం నుంచి అంతర్వేది వరకు లెక్కలు వడపోసింది. దీంతో పాత ఖర్చుల నుంచి అప్పటివరకు చేసిన వ్యయాల వరకు మొత్తం గుర్తించింది.21,748 గుర్తించింది. దేవుడి పేరుతో అన్న ప్రసాదాలకు చేసిన ఖర్చుల్లో అనేకమంది ఇఒల లెక్కలు తప్పులుగా చూపించినట్లు ఆడిట్ శాటు గుర్తించింది. అనేక ఖర్చుల విషయంలో అసలు కంటే తప్పుడు వివరాలే అధికంగా దేవాలయాల రికార్డుల్లో పొందుపరిచినట్లు గుర్తించింది.

గత రెండు రోజులుగా ఇఒలకు ఆడిట్లు పూర్తిస్థాయిలో క్లియర్ చేసుకునేలా కాకినాడ అన్నదాన సమాజంలో ఆడిట్ అధికారులు సమావేశాల నిర్వహిస్తు న్నారు. దీనికి పూర్తిస్థాయిలో ఇఒలు హాజరవకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన అన్నవరం దేవస్థానంలో 510 అభ్యంతరాలకు గాను రూ.30 కోట్లు ఆడిట్ బకాయిలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటితోపాటుగా పిఠాపురం,పెద్దాపురం, సామర్లకోట, ద్రాక్షా రామలలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో ఆడిట్ అభ్యంతరాలను అధికారులు గుర్తించగా వీటిని క్లియర్ చేసుకునేందుకు ఇఒలు తలలు పట్టుకుంటున్నారు. అయితే రాష్ట్ర అధికారులు ఆడిటర్ అభ్యంతరాలపై పూర్తిస్థాయిలో క్లియర్ చేసేలా అధికారులపై ఒత్తిడి తేవడంతోపాటు, జిల్లా అధికారికి రెండుసార్లు మెమొ కూడా జారీ చేసినట్లు సమాచారం. దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాల్లో ఆడిట్ అభ్యంతరాలు, లెక్కలకు పొంతన ఉం టుందా. లేక అభ్యంతరాలు తెలిపిన సొమ్ముకు బాధ్యులు ఎవరుగా గుర్తించాలి అనే దానిపై సందిగ్ధత నెలకొంది.



కాకినాడ అన్నదాన సమాజంలో ఆడిట్ అధికారులు నిర్వహిచిన సమావేశంలో ఇవోలు

కచ్ఛితంగా ఆడిట్ నిర్వహించాలి



దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఒక రూపాయి ఖర్చు చేయాలన్న ముందుగా ప్రీ ఆడిట్ నిర్వహించాలి. పేరుకుపోయిన ఆడిట్ అభ్యంతరాలకు సంబంధిత ఆలయ అధికారులు సరైన లెక్కలు చూపించాలి. లేకపోతే ఆడిట్ అభ్యంతరాలు ఎప్పటికి అలానే ఉంటాయి.

జిల్లా ఆడిట్ అధికారి చంద్ర రావు

నాణ్యమైన విద్య కోసమే ఉచిత ట్యాబ్‌లు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రపంచ వ్యాప్తంగా పోటీని తట్టుకొని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు పొందాలంటే నాణ్యమైన విద్య అవసరమని.. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందిస్తోందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.. బుధవారం కాకినాడ రూరల్ మండలం పండూరు జడ్‌పి ఉన్నతపాఠశాలలో 8వ తరగతి విద్యా ర్థులు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను కలెక్టర్ కృతికా శుక్లా.. కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్యాబ్ బయట మార్కెట్లో రూ. 16 వేలు ఉంటుందని, బైజూస్ కంటెంట్ విలువ రూ.32 వేలని ఇలా దాదాపు రూ.50 వేలు విలువచేసే బైజూస్ కంటెంట్ ప్రీలోడెడ్ ట్యాబ్‌ను ప్రభుత్వం ఉచితంగా 8వ తరగతి విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఈ ట్యాబ్‌లో ప్రతి పాఠం సవివరంగా ఉంటుందని, ప్రశ్నలు కూడా ఉంటాయని ఉదాహరణతో వివరించారు. ట్యాబ్ ఒకవేళ పనిచేయకుంటే గ్రామ/వార్డు సచివాలయాలను సంప్రదించవచ్చని కలెక్టర్ వెల్లడించారు. ఎంఎల్ఎ కన్న బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు దాదాపు రూ.700 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ట్యాబ్ లను అందిస్తున్నార న్నారు. కాకినాడ జిల్లాలో 23,093 ట్యాబ్‌లు, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 2,547 ట్యాబ్‌లు అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో పి.నారాయణమూర్తి, డిప్యూటీ డీఈవో డానియల్ రాజు, కాకినాడ గ్రామీణ మండల తహశీల్దార్ మురార్జీ, ఎంఈవో ఎల్.గణేష్ బాబు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూలో హెచ్ఎం తోటకూర సాయిరామకష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ముఖ్యఅతిథిగా 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్ ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్‌లు ఉబా జాన్ మోజేష్, గోకిన సుమిత్ర దేవి, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, జడ్‌పిటిసి ఎలిశెట్టి అమృత, ఆవాల రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ అస్మద్ నయీమ్, కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, నేతల హరిబాబు. వివిధ పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూదానోద్యమ భూములు ప్రజలకు పంచాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎంతో కాలంగా పెత్తందారులు చేతులో ఉన్న సుమారు 20 ఎకరాల భూదా నోద్యమ భూములను పేదలకు పంచాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో తిరుమాలి గ్రామ స్తులు బుధవారం ఆందోళన నిర్వహించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ తిరుమాలి గ్రామ రెవెన్యూలో వివిధ సర్వే నెంబర్ లో ఉన్న 20 ఎకరాల 7 సెంట్ల భూమిని భూమిలేని నిరుపేదలకు 20 సెంట్లు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు సోమాల కుసల, కందుల క్రాంతి కుమార్, దొమ్మేటి నూకరత్నం, బొండాడ పార్వతి, కందుల ప్రసాద్ నాయకత్వంలో పెద్ద ఎత్తున తిరుమాలి గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన

ప్రజాశక్తి-కరప

పెద్దపురప్పాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిలియన్ హార్ట్స్ బీటింగ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బేసిక్ లైఫ్ సపోర్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. హెచ్ఎం శ్రీనివాస్, ఎన్‌సిసి అధికారి తెలగాని వెంకట్రావు మాట్లా డుతూ ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఆ ప్రాంతానికి రావడానికి పట్టే సమయంలో మన దగ్గర ఉన్న పరికరాలతో వాళ్లని ఎలా కాపాడాలి, కుక్క, పాము కాటుకి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. హార్ట్ ఎటాక్ వంటి వాటికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సిపిఆర్ ఎలా చేయాలి అన్నదానిపై డాక్టర్ రాజేష్ వివరిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నార.

కార్టూ'నిజం'





సిఐటియు కు అనుబంధంగా ఎన్నికైన కాకినాడ క్లాప్ డ్రైవర్స్ నూతన కమిటీ



సిఐటియు కు అనుబంధంగా ఎన్నికైన కరప మండల నూతన కమిటీ

సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమం

సిఐటియు అనుబంధంగా క్లాప్ డ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కాకినాడ

సమస్యలపై దశలవారీగా ఉద్యమించాలని క్లాప్ డ్రైవర్ల నూతన కమిటీ గౌరవాధ్యక్షులు, సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు పిలుపు నిచ్చారు.కాకినాడ నగర పాలక సంస్థలో పారిశుధ్య నిర్వహణ చెత్త సేకరణ లో సేవలు అందిస్తున్న క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) డ్రైవర్స్ బుధవారం సిఐటియు అనుబంధంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ సభ్యులంతా ఐక్యంగా ఉండి జీతాలు, సౌకర్యాలు కల్పించుకోవడానికి కషి చేద్దామన్నారు. పలివెల వీరబాబు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, పి.ఎఫ్., ఇఎస్ఐ ఖచ్చితంగా అమలు చేయాలని, సంక్రాంతికి బోనస్ ఇప్పించాలని, వారాంతపు సెలవులు అమలు చేయాలని, బీమా చేయించాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. అధికారులు, క్లాప్ వాహన కాంట్రాక్టర్లు ఐక్యతగా క్లాప్ డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.




క్లాప్ డ్రైవర్ల అధ్యక్ష, కార్యదర్శులు శివశంకర్ అభిరామ్

నూతన కార్యవర్గం

అధ్యక్షుడుగా ఎం.శివశంకర్, కార్యదర్శిగా ఎస్. అభిరామ్, కోశాధికారి గా టి.గంగాధర్, ఉపాధ్యక్షుడుగా నక్కా గంగాధర్, సహాయ కార్యదర్శి టి. శ్రీను కమిటీ సభ్యులు గా సభ్యులు టి. సూరిబాబు, ఎన్. పెద అప్పన్న, టి. వెంకట రమణ, ఎన్. సూరిబాబు, కె.రాము, సిహెచ్. నానిబాబు తదితరులు ఎన్నికయ్యారు. యూనియన్ గౌరవా ధ్యక్షులుగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబును ఎన్నుకున్నారు.

కరప సిఐటియు కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కరప

కరప మండల సిఐటియు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.వి. రమణ తెలిపారు. బుధవారం స్థానిక సిఐటియు అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు ఎంవి రమణ మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కామిరెడ్డి సురేష్, ఉపాధ్యక్షులుగా బుద్దాల రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి వీర వేణి, సహాయ కార్యదర్శిగా మచ్చ నాగర్జున, కోశాధికారిగా పోలినాటి విజయకుమారి, కమిటీ సభ్యులుగా శ్రీపాదం వరలక్ష్మి, మేడిశెట్టి త్రిమూర్తులు, రెడ్డి వెంకటలక్ష్మి, ఎర్రమనేడు సుబ్రహ్మణ్యం, మచ్చ భవాని ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భవన నిర్మాణ, అంగన్ వాడీలు, ఆశా, మిడ్ డే మీల్స్ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



పారిశుధ్యంపై వివరిస్తున్న ఎడిసి నాగనరసింహారావు

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నిషేధించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లలను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు హెచ్చరించారు. బుధవారం ఆయన కాకినాడ 29 వ డివిజన్ పరిధిలోని పెద్ద మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి ఫిష్ మార్కెట్, వెజిటబుల్ మార్కెట్, ఫ్రూట్ మార్కెట్లలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వ్యాపా రులతో మాట్లాడి కూరగాయలు, పండ్ల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రత్యేక డస్ట్‌బిన్‌లో ఉంచి పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించాలని సూచించారు. మార్కెట్ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొనుగోలుదారులకు ఇబ్బందులు కలగకుండా, సమస్య తలెత్త కుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నిషేధించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని ఆదేశించారు. ఎక్కడైనా వినియోగించినట్లు తమ దృష్టికి వస్తే ఆయా దుకాణాల యజమాను లపై పెనాల్టీలు విధించడంతోపాటు, దుకాణాలను కూడా సీజ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత కాకినాడగా నగరాన్ని తీర్చి దిద్దే విషయంలో వ్యాపారులతో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఏడిసి నాగ నరసింహారావు కోరారు. ఆయన వెంట శానిటరీ సూపర్వైజర్ రాంబాబు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఉత్సాహంగా సిఎం జగన్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - యంత్రాంగం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం జిల్లాలోని ముఖ్యకేంద్రాల్లో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కాకినాడ కార్పొరేషన్ ఉమ్మడి జిల్లా పరిషత్ కార్యాలయంలో సిఇఒ ఎన్‌వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో చైర్మన్ పెప్పర్తి వేణుగోపాలరావు, కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఉద్యోగులకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. **తాళ్లరేవు** తాళ్లరేవు సిహెచ్‌సిలో ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది రక్తదానం చేశారు. తాళ్లరేవు మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడుపూడి శివన్నారాయణ తనయుడు కుడుపూడి శ్రీనివాస్ భోజనాలు అందజేశారు. సిహెచ్.సిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, వైస్ ఎంపీపీలు ధూళిపూడి బాబీ, కొపనాతి లలిత, మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, హరీష్, హరిబాబు, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ పాల్గొన్నారు. **రౌతులపూడి** పంచాయతీ కార్యాలయంలో ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కేక్ కట్ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి అబ్జర్వర్ కుడిపూడి భారత్, జడ్‌పిటిసి బొల్లు లక్ష్మణమూర్తి, సర్పంచ్ అర్జమ్మ, ఉప సర్పంచ్ ఉన్నారు. అన్నవరం దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు వాసిరెడ్డి జమీల్ ఆధ్వర్యంలో సరస్వతి విద్యానికేతన్ ఆవరణలో వృద్ధులకు వికలాంగు లకు, వితంతువులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. తునికి మదర్ బ్లడ్ బ్యాంక్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. రాజమహేంద్రవరానికి చెందిన విజయ ఆసుపత్రి సహకారంతో 280 ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి, రౌతులపూడి మాజీ సర్పంచ్ వాసిరెడ్డి దేవుళ్లు, పోలుపర్తి తాతాజీ పాల్గొన్నారు. **పెద్దాపురం** వైసిపీ కార్యాలయంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. మునిసిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిర్యాల రాజా పాల్గొన్నారు. కాండ్రకోటలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్, ఉపసర్పంచ్ జోకా నానాజీ, ఎంపీటీసీ జాగు వీరభద్రరావు, సొసైటీ అధ్యక్షులు పల్లా గంగారావు పాల్గొ న్నారు. **కాజులూరు** మండలంలో గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు సచివాలయ ఉద్యోగులు స్థానిక కార్యకర్తలు కేక్ కట్ చేసి, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **గండేపల్లి** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చలగల దొరబాబు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, జాస్తి వసంత్ సిఎం జగన్ చిత్రపటానికి పాలాభి షేకంచేశారు. తాళ్లూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో వ్యవసాయ శాఖ మండలి డైరెక్టర్ వీరబాబు, ఎంపిటిసి రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లగల్ల దొరబాబు పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. **ఏలేశ్వరం:** ప్రత్తిపాడు మండలం వొమ్మంగిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో కుడిపూడి భరత్ రోగులకు పాలు పళ్ళు అందజేశారు. **పెదపూడి** మండలం కరకుదురు సర్పంచ్, హితకారిణి సమాజం రాష్ట్ర డైరెక్టర్ ఉండ్రు చంద్రకళ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్స్ పంపిణి చేసారు. వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్నబాబు, మాజీ సర్పంచ్ సానా రాంబాబు, వాసంశెట్టి మాధవ, చిట్టూరి సత్తిబాబు పాల్గొన్నారు. **కరప**లో ఎంపీపీ పెంకె శ్రీ లక్ష్మీ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సాదె ఆశాజ్యోతి కుమార్ ఆధ్వర్యంలో భారీ కేక ని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాకినాడ రూరల్ వైసీపీ క్యాంప్ కార్యాలయం వద్ద రక్తదానం శిబిరంలో రక్తం దానం చేశారు. వైస్ ఎంపీపీ పి.భీమ్ శంకర్, భోగిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ వేణుగోపాలరావు



గండేపల్లిలో కేక్‌కట్ చేసి వేడుకలు చేసుకుంటున్న వైసిపి నాయకులు



తాళ్లరేవులో మానసిక వికలాంగుల పాఠశాలలో మాట్లాడుతున్న కుడుపూడి శ్రీనివాస్



ర్యాలీలో పాల్గొన్న ఎస్‌సిఎస్‌టి నాయకులు, టిడిపి నాయకులు

వైసిపి హయాంలో 27 దళిత సంక్షేమ పథకాల రద్దు

కాకినాడలో దళితుల ఆధ్వర్యంలో సమరభేరి ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన 27 దళితుల సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, జిల్లా టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. దళిత సంక్షేమాన్ని, అభివద్ధిని నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో కాకినాడలో దళితుల సమరభేరి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కొల్లా బత్తుల అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, టిడిపి మాజీ ఎంఎల్‌ఎలు వనమాడి కొండబాబు, ఎస్వీఎస్ఎన్ వర్మ, వంతల రాజేశ్వరి, దాట్ల బుచ్చిరాజు, వరుపుల రాజా, గొల్లపల్లి సూర్యరావు పాల్గొన్నారు. దళితులను అందరిని ఐక్యం చేసి దళితులు మోసపోతున్న విధానాన్ని తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నాయకులు తెలిపారు.



డీజిల్ బంకు వద్ద ధర్నా చేస్తున్న మత్స్యకారులు

డీజిల్ సబ్సిడీ సొమ్ములు ఖాతాల్లో వేయాలి

-పెట్రోలు బంకు యజమానుల తీరుపై మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

పెట్రోలు బంకు యజమానులు డీజిల్ సబ్సిడీ సొమ్ములు సక్రమంగా ఇవ్వడం లేదని, ప్రభుత్వం అందించే డీజిల్ సబ్సిడీ సొమ్ములు నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని కోరుతూ మత్స్యకారులు బుధవారం ఉప్పాడలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేటకి వెళ్లే మత్స్యకారులకు లీటర్‌కు రూ.9 చొప్పున సబ్సిడీ అంది స్తుందని అయితే గత మూడు నెలల నుండి బంకు యజమాని సబ్సిడీ సొమ్ములను ఇవ్వడం లేదని మత్స్యకారులు తెలిపారు. నెలకు ఒక బోటుకు 300 లీటర్ల డీజిల్ వేయించు కుంటామని సబ్సిడీగా నెలకు 2,700 రూపాయలు రావలసి ఉన్న బంకు యాజమాన్యం మాత్రం చెల్లించడం లేదని తెలిపారు. జగన్ సర్కార్ సంక్షేమ పథకాల సొమ్ములను నేరుగా బ్యాంకు ఖాతాలో వేస్తుండగా మత్స్యకారులకు అందించే డీజిల్ సబ్సిడీ మాత్రం బ్యాంకు ఖాతాలో కాకుండా బంకులకు ద్వారా అందిస్తుండటంతో బంకు యజమానులు మాత్రం సబ్సిడీ సొమ్మును ఇవ్వకుండా స్వాహా చేస్తున్నారని మత్స్యకారులు తెలిపారు. సుమారుగా 1500 బోట్లు ఇక్కడ ఉన్నాయని ఏ ఒక్కరికి సబ్సిడీ సొమ్ములు ఇవ్వడం లేదని తెలిపారు దీంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ కార్డులు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలో సబ్సిడీ సొమ్మును జమ అయ్యేలా చూడాలని వారు కోరారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 11 అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ సిడిపిఓ జి ఉష బుధవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని జే తిమ్మాపురం, పులిమేరు, రాయభూపాలపట్నం, గుడివాడ, గోరింట, జి.రాగంపేట, తామరాడ, గోనేడ, ఎర్రవరం గ్రామాల్లో ఒక్కొక్కటి, చిల్లంగి గ్రామంలో రెండు అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఖాళీలున్నా యన్నారు. స్థానికులైన వివాహిత మహిళలు ఈ ఏడాది జూలై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాల వయసు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 31వ తేదీలోగా తమ సర్టిఫికెట్లతో దరఖాస్తు ఫారాలను అందజేయా లన్నారు. **కరప** మండలం కరప గ్రామపరిధిలో అంగన్వాడి కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టుల ఖాళీలు భర్తీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తాళ్లరేవు ప్రాజెక్టు సమగ్ర శిశు అభివృద్ధి సేవా అధికారిణి వి.మాధవి తెలిపారు. కరపలో సెంటరు- 6, ఓసి, కేటగిరీ అంగన్‌వాడీ కార్యకర్త, సెంటరు-8 సహాయకురాలు బిసి-సి, సెంటరు 7 బిసి-ఇ, సహా యకురాలు, సెంటరు-2 సహాయకురాలు,బిసి-డి ఖాళీలు, కూరాడ గ్రామంలో ఓసి కేటగిరీలో సహాయకురాలు ఖాళీలు వున్నాయని తెలిపారు. 21సంవత్సరాలు వయస్సు నిండి 35 సంవత్సరాలులోపు మహిళలు వుండాలి దరఖాస్తులు తాళ్ళరేవు ప్రోజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయా లని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా నాగు ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

చత్తీస్ గడ్ రాష్ట్రంలోని భిలాయి లో ప్రవాసాంధ్ర ప్రజానాట్య మండలి, న్యూఢిల్లీ ఆది లీల ఫౌండేషన్ 18,19,20 తేదీలలో నిర్వహించిన అఖిల భారత నాటక పరిషత్‌లో పెద్దాపురం మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కేదారి నాగు ప్రజావాగ్గేయ కారుడు గోరేటి వెంకన్న నుంచి ఉత్తమ మేకప్ ఆర్టిస్టు బహుమతి అందుకు న్నారు. చిలకలూరిపేట వారు ప్రదర్శించిన "ఆకలితో సరదాగా" నాటికలో కళాకారు లకు నాగు మేకప్ ఆర్టిస్ట్ గా పని చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, మహ పాతిన రాంబాబు, అప్పన్న నాగును అభినందించారు.



గోరేటి వెంకన్న నుంచి బహుమతి అందుకుంటున్న నాగు

మున్సిపల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

పలాస మున్సిపల్ కమిషనర్ ఆ మున్సిపాలిటీకి చెందిన మహిళా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై వేధింపులకు పాల్పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా ప్రవర్తించినందుకు నిరసనగా బుధవారం పెద్దాపురం మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మున్సిపల్ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. కార్యక్ర మంలో మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి రవికుమార్, కార్యదర్శి పి.ఎస్.కె గాంధీ, సహాయ కార్యదర్శి పి రామకృష్ణ, గౌరవాధ్యక్షులు డి దావీదు రాజు, కోశాధికారి ఎస్ వివిఎస్ మూర్తి పాల్గొన్నారు.

వినియోదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దాపురం

జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా స్థానిక పద్మనాభ కాలనీ లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్ళమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తూనికలు కొలతలు శాఖ అధికారి వి.మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొన్నారు. మోహన్ తూనికలు కొలతల్లో జరిగే మోసాలపై పయోగాత్మకంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన

జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) -2023 కింద ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ పి.భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకా నంద సమావేశ మందిరంలో కలెక్టర్ కృతికా, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన ఎస్ఎస్ఆర్-2023 కార్యకలాపాలపై ఇఆర్ఒ, ఏఈఆర్ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయా నియోజక వర్గాల ఈఆర్ఒల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా కొత్తగా ఓటరుగా నమోదు, తొలగింపు, ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించడం, బదిలీ తదితరాలకు సంబంధించి 66,499 క్లెయిమ్‌లు, అభ్యంతరాలు వచ్చాయని వీటిలో ఇప్పటికే 49,476 దరఖాస్తుల పరిష్కారం అయినట్టు తెలిపారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఈ నెల 23 నాటికి దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తిచేయాలని సూచించారు. కాకినాడ జిల్లాలో దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ చాలా బాగా జరుగుతోం దని ఇందుకు జిల్లా కలెక్టర్ నేతత్వంలో కషిచేస్తున్న ఈఆర్ఒ, ఏఈఆర్ఒలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతా తనిఖీలు నిర్వహించాలని నిష్పక్షపాతంగా, పారదర్శకతతో, జవాబుదారీతనంతో దరఖాస్తుల పరిష్కారం జరగాలని భాస్కర్ సూచించారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2023లో భాగంగా నవంబర్ 19, 20 తేదీలతో పాటు డిసెంబర్ 3, 4 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2022, నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8 వరకు ఫారం-6 ద్వారా 35,713 దరఖాస్తులను స్వీకరించినట్లు వెల్లడించారు. ఇందులో 18-19 వయసు వారి దరఖాస్తులు 14,583 ఉన్నట్లు వెల్లడిం చారు. వీటితో పాటు మొత్తం దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బివి.రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా వైస్ ఛైర్మన్ కె.సుబ్బారావు, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

పోలింగ్ స్టేషన్ల సందర్శన

కాకినాడ కార్పొరేషన్ : ఓటర్ల జాబితా పరిశీలకులు పి భాస్కర్, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, ఈఆర్ఓ కె.రమేష్‌తో కలిసి బుధవారం కాకినాడ సిటీ నియోజక వర్గ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. బాలభవన్, గాంధీనగర్ ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ స్టేషన్లలో అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో సవరణలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై ఆయన సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ విషయంలో ఈఆర్వో, కమిషనర్ కే.రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట ఏఈఆర్ఓ సీతాపతి, పలువురు కార్పొరేషన్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ప్రభుత్వం మారితేనే అభివృద్ధి



తాళ్లరేవులో పజలతో మాట్లాడుతున్న దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ ప్రభుత్వం మారితే గానీ మాకు అభివృద్ధి ఉండదని ప్రజలందరూ చెబుతున్నారన్నాని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. బుధవారం జి. వేమవరంలో ఆయన ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ద్వారా టిడిపి నాయకులతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సర్వే ఫారాలను పూర్తి చేసి, ప్రతి ఇంటి నుంచి 92612 92612 అను నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయించారు. నిత్యావసర ధరలు అందుబాటులో ఉండాలన్న నిరుద్యోగ సమస్య తీరాలన్న చంద్రబాబు మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుబ్బరాజు అన్నారు. కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ , వాడ్రేవు వీరబాబు, గండి అప్పారావు నాగేశ్వరరావు, వరదరాజు, వీరన్న యాదవ్, పుణ్యమంతుల శ్రీను, లోవరాజు, కట్టా త్రిమూర్తులు, దూళిపూడి వెంకటరమణ (బాబి) తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ పరిధిలోని 13,14,15,16 వార్డులలో ఎమ్మెల్యే నిమ్మకా యల చినరాజప్ప ఆధ్వర్యంలో " ఇదేం కర్మ మన రాష్ట్రానికి " నిర్వహించారు వైసీపీ ప్రభుత్వ పాలనలో ధరలు పెంచడం, పన్నులు వేయడం తప్ప అభివద్ధి శూన్యమన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండదండలందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, కాకినాడ రామారావు, కొరిపూరి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దాపురంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప

వినియోగంలోకి జగన్నాథపురం 2వ వంతెన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జగన్నాథపురం కోటిపల్లి బస్టాండ్ వద్ద గతంలో కుంగి పోవడంతో పూర్తిస్థాయిలో రూ. 5.25 కోట్ల వ్యయంతో ఈ బ్రిడ్జి పున్ణనిర్మాణ చేసిన రెండవ వంతెనను సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం కౌడ ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న్, నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ వంతెనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చోడిపల్లి ప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్‌బషీరుద్దీన్, ఎస్‌ఈ సత్యకుమారి, డిఈ మాధవీ, టీపీఆర్వో కష్ణమోహన్, స్మార్ట్‌సిటీ మాజీ ఛైర్మన్ అల్లి రాజబాబు, స్థానిక మాజీ కార్పొరేటర్ నందం, పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



వంతెనను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

క్వారీ ప్రమాద నిందితులకు రిమాండ్

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్ పైడిపాల క్వారీ ప్రమాదానికి బాధ్యులైన జి.సత్తిబాబు, ప్రసాద్, రెడ్డి అనే ముగ్గురు నిందితులను బుధవారం తుని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తుని రూరల్ సీఐ సన్యాసిరావు విలేకరులకు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో బాలునికి గాయాలు

ప్రజాశక్తి-పెరవలి

మండలం వెంకటరామపురం గ్రామం చెందిన బొక్క సుబ్రహ్మణ్యం కుమారుడు వయసు రెండు సంవత్సరాలు ఆరుబయట ఆడుకుంటూ ఉండగా పిచ్చకుక్క నుదుటిపై కరవడంతో స్థానిక ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి తీసుకు వెళ్ళమన్నారు అక్కడ బాలుడికి నుదుటికీ ఆపరేషన్ చేయగా లక్ష రూపాయలు ఖర్చు అయిందని బాధితుడు తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో పిచ్చ కుక్కలు పిచ్చలవిడిగా తిరిగి గ్రామస్తులు పై తిరగబడి దాడి చేస్తున్న పట్టించుకునే నాథుడు లేడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజుల నుండి విచ్చలవిడిగా కుక్కలు పెరిగిపోతున్న గ్రామపంచాయతీ వారు ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవు. మండలంలోని ముక్కామల ఖండవల్లి కానూరు పెరవలి ఇతర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా కుక్కలు పెరిగి దాడులు చేస్తున్న పంచాయితీ మండల స్థాయి అధికారులు ఇప్పటి వరకు ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవు ప్రజలు పిల్లలు వీటి బారిన పడి ప్రాణాలు మీదకు తెచ్చుకున్న అధికారులకు చీమకుట్టినట్టు లేదని పలువురు అంటున్నారు ఇకనైనా ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హోం గార్డుపై కేసు

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ హోమ్ గార్డ్ మోసుగంటి సురేష్ పై కేసు నమోదు అయ్యింది. ఈదరపల్లి కి చెందిన సానబోయిన నాగబాబు హోమ్ గార్డ్ సురేష్ దగ్గర రూ.రెండు లక్షలు అప్పుగా తీసుకున్నారు.రెండు నెలలు వడ్డీ బాకి ఉండటంతో హోమ్ గార్డ్ సురేష్ నాగబాబును ఉద్దేశించి మాట్లాడిన అసభ్య పదజాలం ఆడియోతో నాగబాబు సోమవారం ఎస్పి స్పందన లో ఫిర్యాదు చేశారు. ఎస్పి సుధీర్ కుమార్ రెడ్డి ఆడియో పరిశీలించి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కు ఆదేశాలు జారిచేశారు. వెంటనే కేసు నమోదు చేసి అతని పై తదుపరి చర్యలకు ఉపక్రమించారు. తనను కులం పేరుతో నాగబాబు దూషించాడనీ అంటూ హోమ్ గార్డ్ సురేష్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - సీతానగరం

లంకూరులో బుధవారం గాదంశెట్టి కృష్ణకు చెందిన తాటాకిల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. సంఘటనా స్థలానికి సీతానగరం పోలీసులు చేరుకుని పరిశీలించారు. జనసేన నాయకులు బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, రూ.పదివేల నగదు అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి, ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మట్ట వెంకటేశ్వరరావ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు -2 సచివాలయంలో బుధవారం ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో గ్రేడ్ -5 సచివాలయ కార్యదర్శి తనపై దురుసుగా ప్రవర్తించారని నగరం పిహెచ్‌సి వైద్యాధికారిణి కె.స్వర్ణలత ఎంపిడిఓ కారుపల్లి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు.దీనిపై విచారణ నిర్వహించి భద్రత కల్పించాలని ఆమె కోరారు. రోగులను పరీక్షించేసేందుకు ఏర్పాటు చేసిన టేబుల్‌ను లాగేశారని దీంతో కాలికి దెబ్బ తగిలిందని ఆమె వాపోయారు.



ఎంపిడిఓ కు షిర్యాదు చేస్తున్న పిహెచ్‌సి వైద్యాధికారి

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

ఈ విషయమై కార్యదర్శి కి మెమో జారీచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపిడిఓ తెలిపారు.

గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక శాఖ గ్రంథాలయానికి ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ అధినేత డివివి సత్యనారాయణ నిరుద్యోగుల సౌకర్యార్థం వివిధ పోటీ పరీక్షలకు ఉపకరించే పుస్తకాలను అందజేశారు. పోలీస్, ఎస్ఐ, బ్యాంక్ ఎస్ఎస్‌సి ఎపి పిఎస్‌సి ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు స్టడీ మెటీరియల్ వినియోగిం చుకుని ఉద్యోగాలకు పొందాలని గ్రంథాలయ పాలకులు కల్వకొండల సత్య నారాయణ కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ స్థలదాత మూది నారాయణ స్వామి, మాజీ జడ్‌పిటిసి శిడగం వెంకటేశ్వరరావు, వైసిపి మండల ఇన్చార్జ్ బదిరెడ్డి గోవిందబాబు, కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, కోరాడ ప్రసాద్ తొండారపు రాంబాబు, జువ్వెన వీర్రాజు, విశ్రాంత ఉద్యోగులు చెన్నాప్రగడ సత్యగాంధీ, మజ్జి నాగేశ్వరరావు, యస్ ఏసు బాబు పాల్గొన్నారు.

కళాశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - కాజులూరు

పభుత్వ జూనియర్ కళాశాలలో విద్యుత్ అంతరాయాన్ని అధిగమించేందుకు విద్య కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ మహాలక్ష్మి దంపతులు బుధవారం రూ.30 వేల విలువచేసే ఇన్వర్టర్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రినిపాల్, అధ్యాపకులు దాతను సత్కరించారు.